కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో కార్మికుల జీవితాలు చిన్నాభిన్నం

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామేశ్వరరావు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరితో కార్మికులు, శ్రామికుల జీవితాలు చిన్నాభిన్నం అయిపోతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు ఆవేదన వ్యక్తంచేశారు. ఎస్.కోట సీపీఐ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని కామేశ్వరరావు మంగళవారం ఆవిష్కరించి ప్రజలకు 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర్య ఫలాలు కార్పొరేట్ శక్తులకు దక్కుతు న్నాయని స్పష్టం చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు ఈ ప్రభుత్వాల పాలనతో నరకయాతన పడుతు న్నారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఒకొక్కటిగా ప్రయివేటీకరణ దిశగా కేంద్ర ప్రభుత్వం నడిపిస్తోందని, స్టీలు ప్లాంటు వంటి లాభాల్లో నడుస్తున్న సంస్థలకు సొంత గనులు కేటాయించక పోవడంతో వచ్చే నష్టాలను సాకుగా చూపించి ప్రయివేటు కంపెనీకి ధారాదత్తం చేసే స్తోందన్నారు. ఇక మణిపూర్ వంటి బీజేపీ పాలిత రాష్ట్రంలో జరిగిన అల్లర్లు, హింసాకాండలో వందల మంది మృత్యువాత పడినా కేంద్రం చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధిపై దృష్టి సారించక పోవడంతో చదువుకునే యువకులకు ఉపాధి అవకాశాలు లేక బెంగళూరు, హైదరాబాద్, చెన్నై వంటి రాష్ట్రాలకు వలసలు పోతున్నారని, పెరిగిన పెట్రోలు, డీజిల్ వంటి ధరలను తగ్గించక పోగా వాటిపై మరింత భారం వేయడంతో రవాణా రంగం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొం టోందన్నారు. అప్పుల భారం అధికం కావడం, అభివృద్ధి కుంటుపడుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి, పాలకులు వ్యవహరిస్తున్న తీరు విస్మయ పరుస్తోందని ఎద్దేవాచేశారు.

నిరంతరం అప్రమత్తంగా ఉండాలి : ఎస్.ఐ

డ్రైవర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, చెడు అలవాట్లు లేకుండా మీ కుటుంబాలను చక్కగా చూసు కోవాలని, చిన్నారులను బాగా చది వించాలని ఎస్.ఐ జె.తారకేశ్వరరావు సూ చించారు. ఎస్.కోట లగేజీ ఆటో యూనియన్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్ది కృష్ణ నేతృత్వంలో ఎస్.ఐ ఆవిష్క రించారు. ఈ కార్యక్రమాల్లో సీపీఐ నాయకులు మద్ది కృష్ణ, మోపాడ మధు, షేక్ స్వామి, అప్పలరాజు, వాడపల్లి గోపి, భీముడు, ఆటో, డ్రైవర్ యూనియన్ నాయకులు సురేష్, సతీష్, ఎం.అప్పలరాజు, గురుమూర్తి, ఎం.గంగాధర్, సూరప్పారావు, సరిపల్లి రాంబాబు, నానిగిరి అశోక్, కళాసీ యూనియన్ పాల్గొన్నారు.

వి.కృష్ణంరాజు ద్వితీయ వర్ధంతి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : దివంగత మాజీ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.కృష్ణంరాజు ద్వితీయ వర్ధంతి సందర్భంగా మంగళ వారం మహారాజా ఆసుపత్రి, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, పార్టీ కార్యాలయంలో సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాము. కార్యక్ర మంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. కామేశ్వరరావు మాట్లాడుతూ ఏఐటీయూసీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దివంగత కృష్ణంరాజు ఏఐటీయూసీకి చేసిన సేవలు మరువలేని అన్నారు జిల్లావ్యాప్తంగా ఏఐటీయుసి బలోపేతానికి విశేష కృషి చేశారన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఓమ్మీ రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు బాయి రమణమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని, మున్సిపల్ వర్కర్స్, హాస్పిటల్ శానిటేషన్, సెక్యూరిటీ వర్కర్స్, భవన నిర్మాణ రంగ కార్మికులు, ఆర్టీసి రిటైర్డ్ ఎంప్లాయిస్ ఏ రాములు, జలగడుగుల కామేష్, పొడుగు రామకృష్ణ, దలాయి శ్రీను, కళ్యాణ్ శ్రీను, తుపాకుల శ్రీను తదితులు పాల్గొన్నారు.

ప్రపంచం గర్వించే స్థాయిలో భారతదేశ ప్రజాస్వామ్యం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర - బొబ్బిలి : ప్రపంచ దేశాలు గర్వించే స్థాయిలో భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందని ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పల నాయుడు పేర్కొన్నారు. 77వ స్వాతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని బొబ్బిలి పట్టణంలో గల తహసీల్దార్ కార్యాలయం మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే శంబంగి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ లాంటి ఎంతోమంది మహోన్నత వ్యక్తుల త్యాగ ఫలితమే ఈ స్వతంత్ర దినోత్సవం అని ఈ రోజున స్వతంత్ర సమరయోధులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవలసిన ఆవశ్యకత ఉందని తెలిపారు. రాష్ట్రాన్ని ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించి గాంధీజీ కలల కన్నా స్వరాజ్య స్థాపనపై ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అడుగులు వేస్తున్నారని అన్నారు. అనేక ఆరోపణలు ఎదుర్కొని ఆంధ్ర రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందే విధంగా,దేశంలో ఆంధ్ర రాష్ట్రాన్ని ఉన్నత స్థానంలో నిలపాలన్నదే సీఎం జగన్మోహన్ రెడ్డి గారి ధ్యేయమని అన్నారు. దేశ రాష్ట్ర,అభివృద్ధికి పౌరులందరూ తమ యొక్క సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ఆయన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డోల రాజేశ్వరరావు, ఉప తహశీల్దార్లు గౌరి శంకర్, సాయికృష్ణ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శశిబూషణరావు, ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా 76 వ స్వతంత్ర దినోత్సవ సంబరాలు

విశాలాంధ్ర - భోగాపురం : భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 76 వసంతాలు పూర్తి చేసుకుంటున్న శుభతరుణంలో మండలం లో 76 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.మండలంలో ప్రతీ ఇంటిపైన మువ్వన్నెల జెండాలు రెపరెప లాడాయి. మండల పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద నెల్లిమర్ల శాసన సభ్యుడు బడ్డుకొండ అప్పలనాయుడు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అనంతరం మండలం లోని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేశారు. భోగాపురం సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ వెంకటేశ్వ రావు జెండాను ఆవిష్కరించి పాఠశాల చిన్నారులకు మిఠాయిలు పంచి పెట్టారు. భోగాపురం పంచాయతీ కార్యాలయం వద్ద ఉప సర్పంచ్ కొమ్మూరి మాధురి, అమటాం రావివలస గ్రామ సచివాలయం వద్ద రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, అలాగే వ్యవసాయ పరపతి సంఘం వద్ద సుందర హరీష్ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మండలంలోని వివిధ పాఠశాలలో ఆట పాటలలో ప్రతిభావంతులైన విద్యార్థులకు మిఠాయిలు, 76వ స్వాతంత్ర దినోత్సవ ప్రశంస పత్రాలు అందజేశారు. పై కార్యక్రమాలలో ఎంపీపీ అనుషారెడ్డి, మండల కన్వీనర్ ఉప్పాడ సూర్యనారాయణరెడ్డి, జెడ్పిటిసి ప్రతినిధి పడాల బానుప్రకాష్, వైస్ ఎంపీపీలు రావాడబాబు, సత్యవతి, ఎంపీడీఓ అప్పలనాయుడు, తహసీల్దార్ సి.హెచ్. బంగార్రాజు, ఎమ్ఇఒలు రమణ మూర్తి, చంద్ర మౌళి, ఏపీఎం రమణ, కొమ్మూరు సుభూషణ రావు, పడాల శ్రీనివాసరావు, ఎంపిటిసిలు, సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్ల తదితరులు హాజరయ్యారు.

ఎంవిజిఆర్‌లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను

విశాలాంధ్ర - డెంకాడ : మండలం లోని చింతలవలస వద్ద ఉన్న ఎంవిజిఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా ఫాలోయింగ్ ఎన్ సి సి పరేడ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం సమానత్వం శ్రేయస్సులతో కూడిన భవిష్యత్తును తలపించే ప్రజల సమిష్టి కృషితో మనం గొప్ప దేశం నిర్మితమైందన్నారు చరిత్ర అంతట మన సమాజాన్ని రూపొందించే సంస్థల సృష్టికి దారి తీసిన వ్యక్తుల యొక్క తిరుగులేని నిబద్ధత ఇది ఐక్య ప్రయత్నాలే ప్రగతి బాటలు వేశాయని భావన ప్రతి రూపమే ఈ సంస్థల ప్రజల సంస్థలను నిర్మిస్తారని క్రమంగా సంస్థలు దేశ నిర్మాణానికి దోహదం చేస్తాయని సబ్ కి సాథ్ సబ్కా వికాస్ యొక్క సారాంశాన్ని ఆయన నొక్కి చెప్పారు అందరి పురోగతి మన జాతీయ తత్వానికి ప్రధానమైనదని మనం వైవిధ్య బలహీనతలే గొప్పతనానికి సాధించడానికి మనకు ఉపయో గించు కోవడం సమగ్రత మరియు సమానత్వం అవకాశాల ద్వారా అభివృద్ధి చెందిన సామరస్య పూర్వకమైన దేశం యొక్క కలను మనం నిజంగా సహకార చేసుకోగలమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు ఎన్ షణ్ముఖరావు ఏ రామచంద్ర రాజు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగమే నేటి స్వాతంత్ర్య ఫలాలు

ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : ఎందరో మహనీయుల పోరాట ఫలితమే నేటి మన స్వేచ్ఛా జీవితమని ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. తమ ప్రాణాలను, ఆస్తులను త్యజించి మనకు స్వాతంత్ర్యాన్ని అందించారని గుర్తు చేశారు. 77వ స్వాతంత్ర్య దిన సంబరాన్ని పురస్కరించుకొని మంగళవారం విజయనగరంలోని తన నివాసం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. జాతిపిత గాంధీ చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెల్లదొరల పాలన నుంచి దేశాన్ని విముక్తి చేసేందుకు.. యావత్ భారతావనిని ఏకతాటి పైకి తెచ్చిన గాంధీ, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ వంటి వారి త్యాగాలను మనమంతా మననం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య సంగ్రామ స్ఫూర్తిని భావితరాలకు తెలియజెప్పాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లారని, నేడు సామాన్య ప్రజలు సైతం ధైర్యంగా బతకగలుగుతున్నారని తెలిపారు. వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తూ.. అవినీతిరహిత పాలనతో దేశానికే రాష్ట్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని చెప్పారు. దేశ భవిష్యత్తుకు యువత కీలకమన్నారు. అందుకే పరిపాలనలో వారికే పెద్దపీట వేస్తున్నామని వివరించారు. మంత్రి బొత్స సత్యనారాయణ సూచనలతో జిల్లా పరిషత్తు చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధుల సహకారంతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ అన్ని రంగాల్లోనూ జిల్లాను ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధికి శాసనసభ్యులుగా తనవంతు కృషి చేస్తున్నానని వెల్లడించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా వ్యక్తిగతంగా తాను ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విజయనగరం టౌన్ : పట్టణంలో ఉన్న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో 76 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవ విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఓమ్మి రమణ, జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్.రంగరాజు, బుగత పావని, బాయి రమణమ్మ, విశాలాంధ్ర బుక్ హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం, పట్టణ నాయకులు ఎ జగన్నాధం, ఎ. రాములు, సురీడమ్మ, ఆల్తి మరయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాని ఆవిష్కరించిన జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర - విజయనగరం : విజయనగరం జిల్లా పరిషత్ ఆవరణలో జాతీయ జండాను ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆవిష్క రించారు. ముందుగా నలుగురికి జూనియర్ అసిస్టెంట్లుగా కారుణ్య నియామకా పత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ నిధుల ద్వారా బొబ్బిలి నియోజకవర్గం గొంగడ గ్రామానికి సోలార్ విద్యుత్ దీపాలను మరియు బిసి వెల్ఫేర్ హాస్టల్ కు యుటిలిటీస్ ను అందజేశారు. అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కోవిడ్ క్లిష్ట పరిస్థితిలో ప్రపంచ దేశాలకు ఆదర్శవంతంగా భారతదేశం నిలిచిందని దానికి మూల కారణం మన పూర్వీకులు మనకు అలవర్చిన సనాతన సంప్రదాయాలు అని తెలిపారు.అనంతరం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడల పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఇన్చార్జ్ సీఈవో రాజకుమార్ గారు, డిపిఓ శ్రీధర్ రాజు గారు, డి.ఎల్.డి.వో నిర్మలాదేవి గారు, జిల్లా పరిషత్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలపై హింస జరగకుండా కఠిన చట్టాలు తేవాలి

ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : మహిళలపై హింస, అత్యాచారాలు, దాడులు వంటివి జరగకుండా కఠిన చట్టాలు అమల్లోకి తేవాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షురాలు మద్ది మాణిక్యం డిమాండ్ చేశారు. ఆగస్టు 15 భారతదేశ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, హింస లేని జీవితం మహిళలకు కావాలని కోరుతూ స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దగల గాంధీజీ విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మద్ది మాణిక్యం మాట్లాడుతూ దేశంలోనూ, రాష్ట్రంలో మహిళలు, బాలికలు, చిన్నారులపై అకృత్యాలు, దాడులు, హింస వంటివి ప్రజ్వరిల్లుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ బీబీ, మండల అధ్యక్షురాలు ఆదిమూలం పార్వతి, ట్రెజరర్ వాడపల్లి సుధ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

హోంమంత్రికి వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర - పార్వతీపురం : రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత మన్యంజిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు సోమవారం సాయంత్రం విచ్చేసిన సంధర్భంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను పోలీస్ యంత్రాంగం చేపట్టింది.ఆద్యంతం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిదులు ప్రత్యేకశ్రద్ధ తీసుకున్నారు.ఎమ్మెల్యే జోగారావు ఇంటివద్దే రాత్రి బస చేయడంతో నియోజక వర్గంలోని నేతలను ఆమెకు ఎమ్మెల్యే పరిచయం చేశారు. చినబొండపల్లిలో ఎమ్మెల్యే జోగారావు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె జనాలనుచూసి కార్యక్రమం నిర్వహణను చూసి సంతృప్తిచెందారు. జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ ఇతర జిల్లా అధికారులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. జిల్లాలోని ముగ్గురుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ,కార్పొరేషన్ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున ఆమెకు స్వాగతం పలికారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరైన ఆమెకు కళాశాల మైదానంలో జిల్లా అధికార యంత్రాంగం చేసిన ఏర్పాట్లును చూసి ఆమె సంతృప్తి చెందారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పూర్తయ్యాక తోటపల్లి కూడా వెళ్లి వెంకన్న దర్శనం చేసుకున్నారు. రెండోసారి జిల్లాకు విచ్చేసిన ఆమె 24 గంటలపాటు జిల్లాలో ఉండటం గమనార్హం. జిల్లాఅధికార యంత్రాంగం, పోలీస్ యంత్రాంగం, సిబ్బంది అడుగడుగునా తనిఖీలు నిర్వహించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకున్నారు. మంగళవారం సాయంత్రం ఆమె వెళ్ళిన సమయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు వీడ్కోలు పలికారు. జిల్లాలో హోంశాఖ మంత్రి పర్యటన విజయవంతం కావడంతో పోలీస్ యంత్రాంగం ఊపిరి పీల్చుకొంది. మన్యంజిల్లా ఏర్పడిన తరువాత రెండు సార్లు తన చేతులమీదుగా జెండా పండుగ చేసుకోవడం పట్ల ఆమె ఆనందాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - కురుపాం : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కురుపాంలో ఘనంగా నిర్వహించారు. ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు లో ఇన్చార్జి న్యాయమూర్తి డి.సౌజన్య, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఆర్. రమేష్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వివి శివరామప్ప, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు జి.రామగోవింద, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ సిహెచ్ ప్రసాద్‌లు, విజ్ఞాన భారతి పాఠశాలలో వీరేష్ చంద్రదేవ్, తెలుగు దేశం పార్టి కార్యాలయంలో ఇన్చార్జి తోయక. జగధీశ్వరి లు,పెన్షనర్ భవనంలో యూనియన్ అధ్యక్షుడు టి.పాండురంగారావు జాతీయ పథాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధులు త్యాగం ను కొనియాడారు.



బెలగాం : 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పార్వతీపురం జిల్లా కోర్టు ప్రాంగణంలో రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదర రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జి.యజ్ఞనారాయణ, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్, పార్వతీపురం బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్ల శ్రీనివాసరావు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో :

పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జంజేటి రామారావు కళాశాల ప్రాంగణంలో జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో కళాశాల పీడి ఎం. తాతబాబు, అధ్యాపకులు తెర్లి రవికుమార్, శ్రీనివాసరావు, సుకన్య, శాంతి, ధనలక్ష్మి, తేజ, వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు, సత్యనారాయణ, తవిటి నాయుడు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



పాచిపెంట : పాచిపెంట మండలంలో మంగళవారం 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు మండల కేంద్రమైన పాచి పెంట తో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు వద్ద పార్టీ కార్యాలయాలు వద్ద పాఠశాలల వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఎం రాజశేఖర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు బి ప్రమీల పోలీస్ స్టేషన్ వద్ద కార్యాలయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వద్ద ఆయా వైద్యాధికారులు వైకాపా పార్టీ కార్యాలయం వద్ద జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నాయకులు పలు ప్రభుత్వ కార్యాలయం వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు

పుంగనూరు దూడను పెంచిన రైతును ప్రశంసలు అందజేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ప్రదర్శనలో సీతానగరం రైతు కంకణాలపల్లి బవనంనారాయణ తెచ్చిన పుంగనూరు దూడను జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు తదితరులు చూసి రైతును ప్రశం సించారు. ఆయనకు మొదటి బహుమతి కూడా అందజేసారు. ఈ కార్యక్రమంలో పశువైద్యశాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు, సీతానగరం ఏడి డాక్టర్ దీన కుమార్, పశువైద్యులు ఎన్.రామారావు, దూడయ జమాని అరవింద్ పాల్గొన్నారు.

పలు జిల్లా కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, ఐటీడిఏ కార్యాలయంలో ఐటీడిఏ పీఓ విష్ణు చరణ్,ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీవో కే.హేమలత, డిఆర్ డిఎలో వెలుగువిడి కిరణ్ కుమార్,జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిఈఓ ప్రేమ్ కుమార్, ఇంజినీరింగ్ కార్యాలయంలో ఈఈ డాక్టరు కృష్ణయాజీ, జిల్లా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి, జిల్లా పంచాయతీ కార్యాలయంలో డిజిపిఓ సత్యనారాయణ, ఐసీడీఎస్ కార్యాలయంలో ఐసీడీఎస్ పీడీ విజయ గౌరీ, ఫైర్ కార్యాలయంలో జిల్లా ఫైర్ ఆఫీసర్ డి.శ్రీరాములు, జిల్లా బిసి సంక్షేమ శాఖ కార్యాలయంలో డిబిసిడబ్ల్యూఓ కృష్ణ, గ్రామీణ నీటిసరఫరావిభాగంలో ఈఈ ప్రభాకరరావు, జిల్లా పశువైద్య కార్యాలయంలో జిల్లా పశువైద్య అధికారి డాక్టరు శ్రీనివాసరావు, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ సునీల్ షరోన్ ఉన్నారు.

351 మందికి ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు అందజేత మంత్రి తానేటి వనిత

విశాలాంధ్ర - పార్వతీపురం : జిల్లాలోని 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ఉత్తమ అధికారులుగా ఎంపిక చేసిన 351మందికి రాష్ట్ర హోంశాఖ మంత్రి తానేటి వనిత, జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని 18మంది జిల్లా అధికారులకు, మిగిలిన వివిధ శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామస్థాయి అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసా పత్రాలను అందజేశారు.జిల్లాస్థాయిలో సీతమ్మపేట,పార్వతీపురం ఐటిడిఎ పిఓలు కల్పనకుమారి, విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలక్టర్,పార్వతీపురం ఆర్డీఓలు నూరుల్ క్వామర్, కె.హేమలత, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్,పంచాయతీ రాజ్ ఈఈ డాక్టరు కృష్ణయాజీ, డిఈఓ ఎన్ ప్రేమ్ కుమార్, ఐసీడీఎస్ పీడీ విజయగౌరీ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి గాయాజుద్దీన్, జిల్లా ఆసుపత్రిల సమన్వయ అధికారి డాక్టర్ బి.వాగ్దేవి, పౌరసరఫరాలఅధికారి ఎం. దేవుళ్ళనాయక్, డ్వామాపిడి కె. రామ చంద్రరావు, జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బి.సత్యనారాయణ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయికుమార్,పార్వతీపురం మున్సిపల్ కమిషనర్ రామప్పలనాయుడు, జిల్లా ఆడిట్ అధికారి ఏవి రమణలు ప్రశంసా పత్రాలను తీసుకున్నారు. ఏఆర్ డిఎస్పీ బి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రాష్ట్ర హోంశాఖ మంత్రికి గౌరవ వందనం, పెరేడ్ నిర్వహణ చేపట్టారు. వివిధ శాఖలు ఏర్పాటుచేసిన శకటాలు, స్టాళ్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఆర్మేడ్ పోలీస్ విభాగం పెరేడ్ నిర్వహణ, మార్చ్ పాస్ట్,వివిధ పాటశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జిల్లాపౌర సంబంధాల కార్యాలయం నుండి సహాయ సమాచార ఇంజనీర్ సి హెచ్ శ్రీనివాసరావు, డివిజనల్ పిఆర్ఓ ఐ.శ్రీనివాసరావులు ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు కూడా ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్నారు.ఈకార్యక్రమంలో జిల్లాల్లోని పార్వతీపురం, కురుపాం ఎమ్మెల్యేలు జోగారావు, పుష్పశ్రీవాణి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ రమాదేవి, జిల్లాలోని అధికారులు, ప్రజాప్రతినిదులు, వివిధ శాఖల ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన ప్రదీప్, వీరేష్ దేవ్

విశాలాంధ్ర - కురుపాం : విశాఖపట్నం లో ఉన్న తెలుగు దేశం పార్టి జాతీయ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు ను మాజీ ఎంపీ వైరిచర్ల. ప్రదీప్ చంద్ర దేవ్ ఆయన తనయుడు ,యువనాయకుడు వీరేష్ చంద్ర దేవ్ లు మర్యాద పూర్వకంగా కలిసారు. సాగునీటి ప్రాజెక్టుల పై యుద్ధ భేరి తోటపల్లి లో విజయవంతం గా నిర్వహించటం పై కురుపాం నియోజకవర్గ కేడర్ ను ,వీరేష్ ను అభినందించారు. ఎమ్మెల్యే టిక్కెట్ ఆశిస్తున్నా వీరేష్ దేవ్ ఏకాంతంగా చంద్రబాబు నాయుడు ను తనతండ్రి తో కలిసి మంగళవారం కలవటం ప్రాధాన్యత సంతరించుకుంది. కురుపాం లో తెలుగు దేశం పార్టి పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చేందుకు శ్రమించి పనిచేయాలని సూచించినట్లు తెలిసింది.

మోడీ హటావో భారత్ బచావో : ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి

విశాలాంధ్ర - బెలగాం : మోడీ హటావో భారత్ బచావో నినాదంతో 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకొని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ సమితి (ఎస్.కె.ఎం) పిలుపులో భాగంగా మంగళవారం పార్వతీపురం మండలం కోటవానివలస గ్రామంలో జాతీయ జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అప్పలనాయుడు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నం కాగా భారతదేశ జాతీయ స్థూలఉత్పత్తి తట్టుకొని నిలబడ్డాది అంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మ వ్యవసాయం, కనుకనే ఉపాధిని కల్పిస్తూ ప్రపంచం భారత్ వైపుకు తొంగిచూసినట్లు చేసిందని గుర్తు చేశారు. ఇదే అదునుగా భావించిన నరేంద్ర మోడీ బహుళజాతి సంస్థలైన ఆదానీ అంబానీలకు వ్యవసాయ రంగాన్ని భూములను అర్పించడానికి రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలు తీసుకురాగా ఢిల్లీ నడిబొడ్డున 13 నెలల పాటు జరిగిన ఉద్యమాన్ని హేళన చేస్తూ, అనేక తప్పుడు ప్రచారాలు కావిస్తూ ఉద్యమాన్ని నేరుగా చూడగా లక్షల మంది కఠోరమైన శ్రమతో ప్రశాంతమైన వాతావరణంలో నిరసన దీక్ష కార్యక్రమం జరుపగా ప్రపంచమే ఉద్యమానికి మద్దతు ఇవ్వగా ఐదు రాష్ట్రాల్లో ఆనాడు ఎన్నికల దగ్గర పడుతున్న నేపథ్యంలో ముసలి కన్నీరు కారుస్తూ నరేంద్ర మోడీ ఉద్యమం చెంతకు వెళ్లి క్షమాపణ చెప్పి చట్టాలను రద్దు చేస్తానని విద్యుత్ సంస్కరణ బిల్లు 2020ని రద్దు చేసుకుంటామని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు కూరంగి మన్మధరావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కులకు భంగం కలిగిస్తూ బహుళజాతి సంస్థలకు నరేంద్ర మోడీ హక్కుల చట్టంలో మార్పు తీసుకొచ్చారని దీన్ని ఆదివాసీలంతా వ్యతిరేకిస్తున్నారని గుర్తు చేశారు. పార్వతీపురం మన్యం జిల్లా రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ బంటు దాసు మాట్లాడుతూ రైతులు పండించే పంటలకు కొనుగోలు చేసే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాటి స్వతంత్ర పోరాట స్ఫూర్తితో సాధించుకున్న హక్కులను చట్టాలను ఈరోజు నరేంద్ర మోడీ బహుళ జాతిసంస్థలకు ఊడిగం చేయటానికి, రాజ్యాంగ స్ఫూర్తికి భంగం కలిగిస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. సంగం, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గరుగుబిల్లి సూరయ్య, ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి బిటి నాయుడు, దుర్గారావు పాల్గొన్నారు.

మహానుభావులు త్యాగఫలమే ఈ స్వతంత్రం

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఎందరో మహానుభావుల త్యాగఫలమే నేడే ఈ స్వతంత్ర దినోత్సవ వేడుకలని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. మంగళవారం చీపురుపల్లి టిడిపి కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎంతో మంది పోరాటం చేసి, అమరులయ్యారు. వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ప్రజా హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు,పైల బలరాం,వెన్నె సన్యాసి నాయుడు,తిరుమలరాజు కిరణ్ కుమార్ రాజు, దన్నాన రామ చంద్రుడు, సారేపాక సురేష్ బాబు,తాడ్డే సన్యాసి నాయుడు,ముల్లు రమణ,రెడ్డి గోవింద,దన్నాన సూరప నాయుడు,పిన్నింటి సన్యాసి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: సీతానగరం మండలంలోని వాడ వాడలా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపిపి బలగ రవనమ్మ జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ బాబ్జి, ఎంపిడిఓ ప్రసాద్, ఈఓపిఆర్డి వర్మ, తహశీల్దార్ ఎన్వీ రమణ, వైద్యులు శిరీష, ఉషారాణి, రాధాకాంత్, మండల విద్యాశాఖాధికారులు సూరిదేముడు, వెంకటరమణ, వెలుగు ఏపిఎం శ్రీరాములు, హౌసింగ్ ఏఈ జానకీరాం,ఉపాధి హామీ ఏపిఓ భాను, రీసర్వే డిటి చిట్టిమ్మ, ఆర్ ఐ కోశ్రీనివాసరావు,తదితర శాఖల అధికారులతోపాటు నాయకులు శ్రీరాములు నాయుడు, బొంగు చిట్టిరాజు, ఈశ్వర నారాయణ, అప్పలనాయుడు, ఆర్వీపార్థసారథి, జొన్నాడ తేరేజమ్మ,ఎస్ కిరణ్, బురిడి కుసుమకుమారి సూర్యనారాయణ,అరవింద్ తదితరులు పాల్గొన్నారు. పశు వైద్య కేంద్రంలో డాక్టర్ చింతల దీనకుమార్, ఎన్ రామారావులు జెండాను ఎగురవేశారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ త్రినాథ, ఉన్నత పాఠశాలలో హెచ్ ఎం ఇల్లా ప్రసన్నలక్ష్మి, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ సూరి దేముడు, పోలీస్ స్టేషన్లో హెచ్ సి గవిరెడ్డి రామక్రిష్ణులు జెండాను ఎగురవేశారు.జోగమ్మపేటలోని ప్రతిభలో ప్రిన్సిపాల్ ధర్మరాజు, సాంఘీక సంక్షేమశాఖ గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, కేజీబివిలో ప్రిన్సిపల్ మండలంలోని 35గ్రామ పంచాయతీలలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అన్ని ఉన్నత, ప్రాదమిక పాఠశాలల్లో, వసతి గృహాల్లో కూడా ఘనంగ జరిపారు.ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థలల్లో జెండాపండుగనుఘనంగ నిర్వహించారు.

తహశీల్దార్, ఉప-తహశీల్దార్, ఎస్ ఐ తదితర అధికారులకు జిల్లా ఉత్తమ అధికారులుగా ప్రశంసాపత్రాలు అందజేత:

మండలానికి చెందిన తహశీల్దార్ ఎన్వీ రమణ, ఉప తహశీల్దార్ పి.చిట్టిమ్మ, ఎస్ ఐ కె.నీలకంఠం, సివిల్ సప్లై డిప్యూటీ తహశీల్దార్ రమేష్ బాబు, ఏఎస్ఓ ఎస్ తవుడు, కాసాపేట విఆర్ఓ నాగమణి, కంప్యూటర్ ఆపరేటర్ ప్రవీణ్ కుమార్లు రాష్ట్ర హోంశాఖ మంత్రి వనిత, జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ అధికారులుగా ప్రశంసా పత్రాలు తీసుకున్నారు. వారిని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ ఐ నీలకంఠంకు ఉత్తమ అధికారిగాగా ప్రశంసా పత్రం అందజేయగా, స్టేషన్లో పోలీస్ సిబ్బంది బి. కుమార్, పి శ్రీనివాసరావులకు పోలీస్ సేవా పతకాలను మంత్రి వనిత వారికి అందజేసారు.

మెరకముడిదాం : మెరకముడిదాం మండలంలో 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం నాడు ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ మువ్వెన్నల జెండా రెపరెప లాడింది. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద మండల పరిషత్ అధ్యక్షురాలు తాడ్డి కృషవేణి, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ పి విజయ్ భాస్కర్ పతాకావిష్కరణ జరిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్, ఎంపిపి లు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య%శీ% కోసం ఎంతో మంది మహానుభావులు చేసిన త్యాగం మరువరానిదన్నారు.స్వాతంత్ర్య%శీ% కోసం జైలు పాలు అయ్యి, చివరకు ప్రాణ త్యాగాలును కూడా చేసిన మహానుభావులు త్యాగాలును కొనియాడారు. విద్యార్థులు జనగణమణ,వందేమాతరం మొదలుగు గీతాలును ఆలపించారు. బుధరాయవలస పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సిహెచ్ నవీన్ పడాల్, గర్భా%శీ% ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ, మెరకముడిదాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్లంనాయుడు లు పతా కావిష్కరించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మండల వైస్ ఎంపిపి టీ హరిబాబు, మండల వైసీపీ నాయకులు కె వెంకటరావు, ఎస్ వెంకటరమణ రాజు, టి వేణుగోపాల్ రావు, ఎంపిడిఓ ఎం రత్నం, తహసీల్దార్ పి విజయ్ భాస్కర్, ఎంఈఓ లు చంద్రశేఖర్, ప్రసాద్ రావు, ఏపీఓ ఎస్ పెదప్పలనాయుడు, పిఆర్ ఎఇ హరికృష్ణ, హౌసింగ్ ఎఇ వెంకటరమణ, డిటి గిరిధర్, అన్ని శాఖలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతీపురం : జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ 77వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.స్వాతంత్ర ఫలాలుగూర్చి, పోలీస్ శాఖ గూర్చి వివరించారు.ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ డాక్టర్ దిలీప్ కిరణ్, పార్వతీపురం సబ్ డివిజన్ ఏఎస్పీ సునీల్ షరోన్, డిఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, వివిధ విభాగాల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయనగరం : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయం లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సాయుధ బలగాల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగుర వేసారు. అనంతరం, అదనపు ఎస్పీ పోలీసు కార్యాలయ ఉద్యోగులు, పోలీసు అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి,చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ ఎల్. శేషాద్రి, డిసిఆర్బీ సిఐ జె. మురళి, ఆర్. బి. రమణమూర్తి, డిపిఓ పర్యవేక్ష కులు ప్రభాకరరావు, కామేశ్వరరావు, డిసిఆర్బీ ఎస్ఐ మరియు ఇతర పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

విజయనగరం : దేశాభివృద్దికి ప్రతీ ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ వద్ద జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన మహనీయుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. దాదాపు 250 ఏళ్లపాటు దేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ పాలకులను తరిమికొట్టడంలో, మన సమరయోధుల పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. వారు ఇచ్చిన స్ఫూర్తితో, దేశాభివృద్దికి ప్రతీఒక్కరూ కంకణబద్దులు కావాలని కోరారు. అనంతరం పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎం.గణపతిరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శృంగవరపుకోట : ఎస్.కోట జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తి కుమారి సబ్బవరపు వాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి వాణి మాట్లాడుతూ అనేకమంది సమరయోధుల త్యాగం, పోరాటాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిదని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ దేశ ఔన్నత్యాన్ని ఇనుమడింప జేయాలని, పిల్లలను బాగా చదివించాలని, కష్టాల్లో ఉన్న తోటి వారికి సహాయపడాలని సూచించారు. ఈ వేడుకల్లో న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు అల్లు సత్యాజీ, ఏపీపీ పప్పు కేశవ, కార్యదర్శి డబ్ల్యు.ఎన్.శర్మ, సీనియర్ న్యాయవాదులు జి.సూరిదేముడు, నానిగిరి తులసీదాసు, గేదెల ప్రకాష్, బి.త్రిమూర్తులు, దొరబాబు, సత్యనారాయణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పట్టణం జండా మహల్ సెంటర్ వద్ద సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో 77 స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా జాతీయ జెండాను సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి మునకాల మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం రావడానికి ఆనాటి బ్రిటిష్ వారితో పోరాటం చేయడానికి ఎంతోమంది తమ ప్రాణాలను తృణప్రయంగా పెట్టి తమ జీవితాలను త్యాగం చేశారని స్వాతంత్రసాధనలో భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఎన్నో పోరాటాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు అవుతున్న ఇప్పటికీ పేదరికం. అత్యాచారాలు, హత్యలు, పెరిగిపోతున్నాయని , ధనవంతులు మరింత ధనవంతులు పేదరికము పెరిగిపోతుందని అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడ వేసే చందంగా ఉందని, మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ . ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల ఆదివాసీ గిరిజనులను దళితులు, పూర్తిగా రక్షణ కరువైందని దళిత గిరిజనుల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని కేంద్ర ప్రభుత్వం తీరు పై ఆరోపించారు.. బిజెపి మతోన్మాద పాలనకు మణిపూర్ సంఘటనలే ప్రధాన నిదర్శనమని. మణిపూర్లో స్త్రీలను అర్ధ నగ్నంగా నడిరోడ్డుపై మతోన్మాద శక్తులు అధికారం చేతిలో ఉంది కదా అని చెప్పి నడిరోడ్లపై ఊరేగించడం బిజెపి పాలనకు నిదర్శనం అన్నారు. దేశంలో ఉన్నటువంటి అపారమైన ఖనిజాలను కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీ లకు కారు చౌకగా అమ్మేసి . ప్రభుత్వ రంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగం మరింత పెరిగిందని సంవత్సరాలకు రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఉన్న పోస్టులను కూడా తీసి ప్రభుత్రంగ సంస్థలను ప్రైవేటు శక్తులకు అమ్మేయడం దుర్మార్గమన్నారు. అఖిల భారత యువజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి కోట అప్పన్న మాట్లాడుతూ ఆనాడు నల్ల దొరలు ఈ దేశాన్ని దోచుకుంటూ ఉంటే ఆ దోపిడీలను. అన్యాయాలను అరికట్టడానికి ఈ దేశ ప్రజలు ఎంతోమంది తమ మాన ప్రాణాలను తృణపాయంగా పెట్టి బ్రిటిష్ వారిని తరిమి కొట్టి స్వాతంత్రం సంపాదించి పెట్టారని గుర్తు చేశారు. కానీ ఆనాడుసాధించిన స్వాతంత్ర్య ఫలాలు అణగారిన వర్గాలకు. అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి చేస్తుందని . కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తునటువంటి ప్రజా వ్యతిరేక విధానాలపై భవిష్యత్తులో జరిగే పోరాటాలకు ప్రజాతంత్ర వాదులు అభ్యుదయవాదులు. ప్రజలు సహకరించాలని మోడీ విధానాలను వ్యతిరేకించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు గొల్లపల్లి తౌడు, వెంపలి బాబ్జి, సత్య రావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : దేశంలోని ప్రతి పౌరుడూ సైనికుల్లా దేశభక్తి కలిగి ఉండాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అభిప్రాయపడ్డారు. ఎస్.కోట తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో 77వ స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే కడుబండి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేందుకు మహాత్మాగాంధీ, అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, నేతాజీ ఇలా ఎంతో మంది సమరయోధులు తమ ప్రాణాలను పణంగా పెట్టి పోరాడారని గుర్తు చేశారు. దేశభక్తి కలిగిన పార్టీ వైఎస్సార్సీపీ అని, దేశ సమగ్రత, సౌరభౌమత్వాన్ని సీఎం జగన్ కాపాడుతున్నారన్నారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని, ఇచ్చిన హామీలను నెరవేర్చారని స్పష్టం చేశారు. ప్రజలంతా మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, తహశీల్దార్ డి.శ్రీనివాసరావు, స్టేట్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, పోతనాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకటరావు, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ రామకృష్ణ, ఏఎంసి డైరెక్టర్ పార్వతి, మండలంలో ఉన్న సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభను కనబర్చిన తహశీల్దార్ కార్యాలయం ఉద్యోగులకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ప్రసంసాపత్రాలు అందజేశారు.

దత్తిరాజేరు : మండల పరిషత్ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయం లో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడుముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ లాంటి ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు.అందులో భాగంగా న్యూటన్ పబ్లిక్ స్కూల్లో పెదమానాపురం ఎస్ ఐ శిరీష జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు, న్యూటన్ ప్రిన్సిపాల్ బడే ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేపాడ : మండలంలో 77వ స్వతంత్ర దినోత్సవం వేడుకలలో భాగంగా మంగళవారం వాడవాడలా మొవ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా మండల కేంద్రమైన వేపాడ తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో జెడ్పిటిసి సభ్యుడు శానాపతి అప్పారావు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేసి పాఠశాల విద్యార్థులచే వందేమాతరం, జన గణ మన గీతాలాపన చేశారు. అలాగే మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్) చేతుల మీదగా జెండా అవిష్కరణ చేయగా ఎంపిడిఓ పట్నాయక్ పలువురు ప్రముఖులు స్వతంత్ర దినోత్సవం గూర్చి వివరించారు. అలాగే స్థానిక వల్లంపూడి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ ఐ కే.రాజేష్, చేతుల మీదుగా జాతీయ పతాకం ఆవిష్కరణ జరిపి పాఠశాల విద్యార్థులచే వందేమాతరం గీతాలాపన చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. అలాగే 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండలంలో గల అన్ని పాఠశాలలో జెండా ఎగరవేసి దేశ సంస్కృతి గురించి, స్వాతంత్రం తెచ్చిన సమరయోధుల గురించి గర్వంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆడపా ఈశ్వరరావు, ఎంపీటీసీ గాడి గంగ తల్లి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఈర్లి సన్యాసినాయుడు, మండల జేసీఎస్ ఇంచార్జ్ బొజంకి శ్రీను,స్థానిక నాయకులు రుద్ర వెంకటరావు, మెలిపాక రమణ ఆదపురెడ్డి ముత్యాల నాయుడు, తహసీల్దార్ ప్రసన్న కుమార్, ఏపీఓ ఆదిలక్ష్మి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో పలువురు ప్రముఖులు, కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా. బొత్స ఝాన్సీ లక్ష్మి, బొత్స పూజిత, కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, ఎన్ సిసి కెప్టెన్ మీసాల సత్యవేణి, లెఫ్టినెంట్ మజ్జి వరలక్ష్మి, ఉదయ్ కిరణ్, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా సాయిదేవ మణి, సీతం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా డి.వి.రామమూర్తి ల సమక్షంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడినది. తమ తమ విధి నిర్వహణలో అత్యుత్తమ సేవలందించిన నలుగురు ప్రముఖులును ఆహ్వానించి సత్కరించడం ఈ ఉత్సవంలో విశేషవిషయం. ఈసందర్భంగా ప్రసంగిస్తూ కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డా బొత్స ఝాన్సీ లక్ష్మి మనమంతా వసుదైవ కుటుంబకం అనే నినాదంతో మన తల్లితండ్రులనూ, గురువులనూ, పెద్దలనూ గౌరవిస్తూ భారత దేశాన్ని అగ్రగామిగానిలబెట్టాలని ఆమె అన్నారు. తదుపరి ప్రముఖ హరికథా కళాకారిణి తాళ్ళ నిర్మల ను దుశ్శాలువతో సత్కరించారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల ఎప్పుడూ కళలను ప్రోత్సహిస్తున్నదని ఈ సత్కారం తనకు చిరస్మరణీయమని నిర్మల తన హర్షం వ్యక్తం చేశారు. ప్రముఖ పాత్రికేయుడు మరియు పవర్ పత్రిక సంపాదకులు పి.అప్పారావు తనకు జరిగిన సత్కారానికి స్పందిస్తూ సీతం కళాశాల జర్నలిజంకు,పాత్రికేయులకు ఎప్పుడూ తన మద్దతు ఇస్తూ ఉంటుందని అన్నారు. తన విధి నిర్వహణలో ఉత్తమ కార్యదీక్ష ప్రదర్శించిన హెడ్ కానిస్టేబుల్ కె.కృష్ణమూర్తి తన ఉపన్యాసంలో తల్లిదండ్రులను గౌరవించడం, సమయపాలన, దేశభక్తి వంటి లక్షణాలను విద్యార్థి దశనుంచే అలవర్చుకోవాలని పేర్కొన్నారు.సినిమా దర్శకులు కాదూరి రమేష్ సీతమ్ కళాశాల సినిమా రంగానికి కూడా ఎంతో ప్రోత్సాహం అందింస్తోందనీ తనకు జరిగిన సత్కారం సినిమారంగమునకు జరిగినదేననీ అన్నారు. ఈ కార్యక్రమం ఇంత వైభోగంగా జరగడం పట్లతన హర్షం వ్యక్తం చేసారు. అందరూ దేశాభివృద్దికి పాటు పడాలని, పెద్దలనూ స్త్రీ లనూ గౌరవించాలనీ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణ రావు పేర్కొన్నారు. దేశభక్తి తో ఈకార్యక్రమం అద్భుతంగా జరిపించినందుకు గాను కళాశాల చైర్మన్ బొత్స సత్యనారాయణ ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సందేశాలు పంపారు.

బొబ్బిలి : ఎందరో త్యాగమూర్తుల ప్రాణ త్యాగం ప్రస్తుతం మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు అన్నారు.అజాధికా అమృత్ మహోత్సవంలో భాగంగా బొబ్బిలి పురపాలక సంఘం రాణి మల్లమ్మదేవి పార్కులో నిర్వహించిన నా భూమి నా దేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. నా భూమి నా దేశం శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు.అదేవిధంగా నా మట్టి నా దేశం ప్రతిజ్ఞ చేశారు.నేల తల్లికి నమస్కారం అంటూ మొక్కలు నాటారు,అనంతరం దేశం కోసం సైనిక దళంలో సేవలందించిన విశ్రాంత సైనిక ఉద్యోగులను ఆయన దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు,వైస్ చైర్మన్లు గోళగాన రమాదేవి,చెలికాని మురళీకృష్ణ,బుడా ప్రతినిధి ఇంటి పార్వతి, గోపాలరావు, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బొమ్మి శ్రీనివాసరావు, పట్టణ, మండల జేసిఎస్ కన్వీనర్లు రేజేటి ఈశ్వరరావు, తమ్మిరెడ్డి దామోదర్,మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ హమీద్,కో ఆప్షన్ సభ్యుడు తెర్లీ సత్యరావ పాల్గొన్నారు.

మెంటాడ : మండలంలో ని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయాలలో ఎంపీపీ రెడ్డి సన్యాసిరాయుడు ముఖ్యఅతిథిగా మువ్వన్నెల జాతీయ పతాక ఆవిష్కరణ నిర్వహించారు . కార్యక్రమంలో వివిధ వ్యక్తులు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వేచ్ఛ సమాజం నిర్మింపబడినదిని వారి కుటుంబాలను ఆస్తులను ప్రాణాలను అర్పించి భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంతో నేడు స్వేచ్ఛగా ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని భావితరాలకు స్ఫూర్తిగా నాటి త్యాగాలు జ్ఞాపకం చేసుకుంటూ నేడు యువజనం ఆయా రంగాలలో స్థిరత్వం నెలకొల్పుకుని దేశ సేవకై ప్రాముఖ్యత వహించాలని నాటి త్యాగమూర్తుల కీర్తిని ప్రశంసించారు. అనంతరం మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు తమ విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణ ,ఎంపీడీవో త్రివిక్రమ రావు , పి.ఏ.సి.యస్.అధ్యక్షులు తాడ్డి రామచంద్రరావు వివిధ శాఖల అధికారులు ,నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సీతంపేట : ఐటీడీఏలో 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి మరియు ఎమ్మెల్యే కళావతి జండా వందనం చేసి దేశానికి స్వతంత్రం రావడానికి కృషి చేసినటువంటి మహానుభావులను స్మరించుకొని వారి త్యాగాలను వివరించారు. అనంతరం ఐటీడీఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలను తిలకించారు అదేవిధంగా వివిధ శాఖలలో ఉత్తమ సేవలు అందించిన 198 మందికి ప్రశంసా పత్రాలను అందించారు. విద్యార్థులంతా బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రోసి రెడ్డి, ఈఈ సింహాచలం, డిడి శ్రీనివాసరావు, జిసిసి డి ఎం సంధ్యారాణి, డిప్యూటీ డిఇఓ లిల్లీరాణి, ఏ టీ డబ్ల్యూ ఓ మంగవేణి, డి ఈ కృష్ణ కుమార్, తాసిల్దార్ నరసింహామూర్తి, సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటారావు తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : పట్టణంలో రింగురోడ్డు వద్ద ఉన్న నారాయణ పాఠశాల పైడితల్లి భవన్ లో మంగళవారం 76 సంవత్సరాలు పూర్తి చేసుకొని, 77 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు. ప్రభావతి దేవి, పాఠశాల హైస్కూల్ కో- ఆర్డినేటర్ జై వెంకట్ జెండాను ఎగురవేసి వందనం చేసారు. మన భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి, త్యాగ భావంతో ప్రాణాలనే తృణప్రాయంగా విడిచి పెట్టిన మన స్వాతంత్ర్య సమర యోధుల కోసం ముఖ్య అతిథులు మాట్లాడారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాన్ని గుర్తించి రేపటి కాలంలో మన భారతదేశ పౌరులుగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రధానంతో ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందితో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

విజయనగరం టౌన్ : ఆగస్టు 15 భారతదేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక శ్రీ చైతన్య పాఠశాల రింగ్ రోడ్డు బ్రాంచ్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ ఉత్సవాలలో పాఠశాల ప్రాంతీయ పర్యవేక్షకులు శ్రీ .వి. శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పతాకావిష్కరణ గావించి గౌరవ వందనాన్ని స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేకతను, త్యాగధనులకీర్తిని కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించే ఉపన్యాసాలను ఇచ్చారు. అనంతరం విద్యార్థినీ, విద్యార్థులు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్ బాబు విద్యార్థులకు,తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోపాఠశాల డీన్లు సత్య నారాయణ, సూర్యచంద్ర, సి.బి.ఐ అప్పలనాయుడు, ఐ.పి.యల్.ఇన్చార్జి. సాయి కిషోర్, ప్రైమరీ నీ ప్రైమరీ ఇన్చార్జులు, మరియు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం : గజపతినగరంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర ఈశ్వరరావు ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంట జాతీయ జెండా ఎగురవేయాలని అప్పుడే మన స్వతంత్ర సమరయోధులు మన భారతమాత ఆనందంతో మునిగిపోతారని అదే వారికి మనం ఇచ్చినటువంటి బహుమతిని అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆరిశెట్టి ఏడుకొండలు ఎమ్మెస్ ఎన్ రాజు భారతి నాగమణి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

విజయనగరం : ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాల ఫలితంగా స్వేచ్ఛా భారత్ ఆవిర్భావం జరిగిందని ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన గారు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విజయనగరం జిల్లా కేంద్రంలోని డిసిఎంఎస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా త్రివర్ణ పతాకాన్ని ఆమె ఎగురవేశారు.కార్యక్రమంలో శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ జోనల్ ఇన్ ఛార్జ్ అవనాపు విక్రమ్ గారు, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ సాయి కుమార్, సిబ్బంది రమేష్, రాఘవులు, సీతారామ్, రాజు, వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం : 77 స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా స్థానిక ఎస్సై సురేందర్ నాయుడు ఇటీవల కొన్ని కేసులలో చాకచక్యంగా స్పందించి కేసులు చేదించం దు కు ప్రతిభ కనబరచడం వలన జిల్లా ఎస్పి దీపికపాటి ఆదేశాల మేరకు జిల్లాఇన్చార్జి మంత్రివర్యులు మరియు డిప్యూటీ ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని ఎస్సైకు మంగళవారం అందజేశారు. ఎస్సైకు ప్రశంసా పత్రం రావడంతో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది పలు రాజకీయ నాయకులు ప్రజలు అభినందనలు తెలిపారు.

అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

పతాకావిష్కరణ చేసిన ఇన్‌చార్జి మంత్రి ముత్యాలనాయుడు
ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
అభివృద్ధిని ప్రతిబింబించిన స్టాల్స్

విశాలాంధ్ర - విజయనగరం : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో మంగళవారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి ఎం.దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ మంత్రిని సాదరంగా ఆహ్వానించారు. మంత్రి ముత్యాలనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. పెరేడ్ పరిశీలన అనంతరం, జిల్లా ప్రజలకు మంత్రి తన స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని వినిపించారు. జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని అన్నారు. జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను, జిల్లాకు మైలురాళ్లుగా నిలిచిన కార్యక్రమాలను వివరించారు. పోలీస్ పెరేడ్ నిష్క్రమణ అనంతరం శాంతిపావురాలను ఎగురవేశారు.

ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సిలు పాకలపాటి రఘువర్మ, డాక్టర్ సురేష్‌బాబు, గజపతినగరం ఎంఎల్‌ఏ బొత్స అప్పలనరసయ్య, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు, డిసిసిబి ఛైర్మన్ వేచలపు వెంకట చినరామినాయుడు, డిసిఎంఎస్ ఛైర్‌పర్సన్ డాక్టర్ అవనాపు భావన, నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, న్యాయమూర్తులను, ఉన్నతాధికారులను, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలు, పతక విజేతలు, ఇతర ప్రముఖులను మంత్రి ముత్యాలనాయుడు పరిచయం చేసుకొని కృతజ్ఞతలు తెలిపారు. నషా ముక్త భారత్ పోస్టర్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆద్యంతమూ అలరించాయి. భారతి పిలిచిందోయ్..మన భారతి పిలిచిందోయ్ గీతాన్ని గంట్యాడ కెజిబివి, మనదేశం...భారత దేశం గీతాన్ని సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, చక్‌దే ఇండియా పిరమిడ్ ప్రదర్శనను ద్వారకామయి అంథుల పాఠశాల, ఏ దేశమేగినా...ఎందు కాలిడినా... పాటను కొండవెలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పుణ్యభూమి నాదేశం గీతాన్ని ఫోర్ట్ సిటీ ఇంగ్లీష్‌మీడియం స్కూల్, ఇండియా హమారే... గీతాన్ని ఎపి రెసిడెన్షియల్ స్కూల్స్ నెల్లిమర్ల, వియ్యంపేట, చీపురుపల్లి పాఠశాలల విద్యార్థులు చక్కని నృత్యాలతో ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలను జిల్లా విద్యాశాఖాధికారి లింగేశ్వరరెడ్డి పర్యవేక్షించారు.

ఆకట్టుకున్న ప్రగతి శకటాలు

స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని, ప్రభుత్వ కార్యక్రమాలను వివరిస్తూ ఈ శకటాలను ప్రదర్శించాయి. జిల్లా వ్యవసాయ, ఉద్యాన, జౌళి, పట్టుపరిశ్రమ శాఖలు సంయుక్తంగా శకటాన్ని ప్రదర్శించాయి. చిరుధాన్యాల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యవసాయ యాంత్రీకరణను వివరిస్తూ జిల్లా వ్యవసాయశాఖ, మహిళా సంక్షేమమే ధ్యేయంగా మహిళలకు అందిస్తున్న పథకాలపై జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, వలసల నివారణకు, గ్రామీణ పేదలకోసం అమలు చేస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అమల్లో జిల్లా ప్రగతిని వివరిస్తూ జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటాలను ప్రదర్శించాయి. రాష్ట్రప్రభుత్వం విద్యారంగంలో ప్రవేశపెట్టిన విప్లవాత్మక సంస్కరణలను కళ్లకు కడుతూ సిబిఎస్‌సి స్కూల్, బైజూస్, డిజిటల్ క్లాస్ రూమ్, డిజిటల్ బోర్డులు, సహిత విద్య, నాడు-నేడు తదితర అంశాలపై విద్యాశాఖ ప్రదర్శించిన శకటం అందరినీ ఆలోచింపజేసింది. కుటుంబ డాక్టర్ కార్యక్రమం ద్వారా ప్రజల ఇంటివద్దకే వైద్యం అందిస్తున్న తీరును జిల్లా వైద్యారోగ్యశాఖ, ప్రభుత్వ వైద్య కళాశాల నమూనాతో ఎపిఎంఎస్‌ఐడిసి, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ త్రాగునీటి సరఫరాకు జరుగుతున్న కృషిపై గ్రామీణ నీటిసరఫరా శకటాలను ప్రదర్శించాయి.

ప్రగతిని ప్రతిబింబించిన స్టాల్స్

వివిధ ప్రభుత్వ శాఖలు తమ ప్రగతిని ప్రతిబింబిస్తూ, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో స్టాల్స్‌ను ఏర్పాటు చేశాయి. జిల్లా పంచాయితీ, గ్రామీణాభివృద్ధి సంస్థ, మత్స్యశాఖ, ఉద్యాన శాఖ, ఎపి సూక్ష్మ మరియు బిందు సేద్యం, సర్వే మరియు భూ రికార్డుల శాఖ, చేనేత జౌళిశాఖ, జిల్లా నైపుణ్యాభివృద్ధి శాఖ, వైద్యారోగ్యశాఖ, వైద్యారోగ్యశాఖ, పశు సంవర్థకశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ, సెట్విజ్, విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సంక్షేమశాఖలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి, శాఖాపరమైన కార్యక్రమాలను ప్రదర్శించాయి. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి బూడి ముత్యాలనాయుడు, జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు, ఎంఎల్‌ఏ బొత్స అప్పలనరసయ్య, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ట్రైనీ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్‌ఓ ఎం.గణపతిరావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించారు. స్టాల్స్ ఏర్పాటును ప్రత్యేక ఉప కలెక్టర్ బి.సుదర్శనదొర పర్యవేక్షించారు.

ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులకు మంత్రి ముత్యాల నాయుడు, ఇతర ప్రజాప్రతినిధుల చేతులమీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఎపి మైక్రో ఇరిగేషన్ ఆధ్వర్యంలో 18 మంది రైతులకు సుమారు రూ.6.5లక్షలు విలువ చేసే బిందు, తుంపర్ల సేద్యం పరికరాలను, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.2.16లక్షలు విలువ చేసే లాప్‌టాప్‌లు-5, స్క్రైబ్స్-3 జతలు, హియరింగ్ మిషన్లు-2 జతలు, వీల్ ఛైర్‌ను పంపిణీ చేశారు. షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐదుగురు ఎస్‌సి రైతులకు ప్రకృతి సేద్యం చేసేందుకు ఒక్కొక్కరికి సుమారు రూ.10వేలు విలువైన 5 విత్తన కిట్లు పంపిణీ చేశారు. బిసి కార్పొరేషన్ ఆధ్వర్యంలో కాపునేస్తం పథకం క్రింద కాపు మహిళలకు ఒక్కొక్కరికీ రూ.15 వేలు చొప్పున 5,934 మందికి ఆర్థిక ప్రోత్సాహకాన్ని, పరిశ్రమల శాఖ ద్వారా జగనన్న బడుగు వికాశం క్రింద ఆరుగురు లబ్దిదారులకు రూ.66.4 లక్షలు విలువైన స్వయం ఉపాధి యూనిట్లను అందజేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా షాదీ తోఫా క్రింద ఒక ముస్లిం జంటకు లక్ష రూపాయల ప్రోత్సాహకాన్ని అందించారు. డిఆర్‌డిఏ ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో, మహిళలు చిరుధాన్యాలతో చేసిన వంటకాలను మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు రుచి చూసి, వారిని అభినందించారు.

ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - పార్వతీపురం/బెలగాం : 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హెూం మరియు విపత్తుల నిర్వహణ శాఖామాత్యులు తానేటి వనిత జెండా ఎగురవేసి పోలీస్ పేరేడ్ ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం హెూం శాఖ మంత్రివర్యులు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా సంపూర్ణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆమె ప్రసంగంలో జిల్లా ప్రగతిని వివరించారు. కార్యక్రమంలో జట్టు ఆశ్రమం, సొంబర మాస్టారు బృందం, కెజిబివి జోగంపేట విద్యార్థినులు, కెజిబివి గరుగుబిల్లి పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ, ఐసిడిఎస్, అగ్రికల్చర్, ఫిషరీస్, విద్యాశాఖ, ఐటిడిఎ, గృహ నిర్మాణ శాఖ, విపత్తుల నిర్వహణ శాఖల శకటాలను ప్రదర్శించారు. అందులో విద్యాశాఖ శకటానికి మొదటి బహుమతి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ శకటానికి రెండవబహుమతి, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ నీటి సరఫరా విభాగానికి మూడవబహుమతి, ఐసిడిఎస్ శకటానికి నాలుగవ బహుమతి గెలుచుకున్నాయి. అనంతరం ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి తానేటి వనిత చేతుల మీదుగా అందజేశారు. మత్స్య శాఖ, పార్వతీపురం ఐటిడిఎ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ, ఉద్యాన శాఖ, పట్టు పరిశ్రమ శాఖ, విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, మెప్మా, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, ఆప్కో, వైద్య ఆరోగ్య శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, ఎస్పీ విక్రాంత్ పాటిల్ సందర్శించారు. స్టాల్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పాలవలస విక్రాంత్, శాసనసభ్యులు అలజంగి జోగారావు, విశ్వసరాయి కళావతి, పాముల పుష్ప శ్రీవాణి, టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, దాసరి కార్పొరేషను చైర్ పర్సన్ ఆర్. రమాదేవి, జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, అదనపు ఎస్పీ ఒ. దిలీప్ కుమార్, ఆర్డిఓ కె. హేమలత, దిశ డిఎస్పీ హర్షిత చంద్ర, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

76 ఏళ్ళ స్వాతంత్ర భారతదేశంలో మహిళలకు రక్షణ ఏదీ?
ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : మహిళా స్వేచ్ఛా కోసం మహాత్ముడు కన్న కలలు నేడు దేశంలో కనుమరుగై పోయాయని ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత పావని ఆవేదన వ్యక్తం చేశారు. 76వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్.ఎఫ్.ఐ.డబ్ల్యూ) ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా విజయనగరం పట్టణంలో కన్యాకాపరమేశ్వరి కోవెల జంక్షన్ లో గల గాంధీ గారి విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా బుగత పావని మీడియాలో మాట్లాడుతూ ఆనాడు గాంధీజీ మహిళలకు పూర్తి రక్షణ కలిగిన నాడే మన దేశానికీ సంపూర్ణ స్వాతంత్రం అన్నారు కానీ మనకు స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు గడిచిన మహిళలకు మాత్రం మన దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్రం, సమానత్వం, ప్రధమంగా మహిళలకు రక్షణ కరువైందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణ కోసం ఎన్ని చట్టాలు చేసిన మహిళలకు రక్షణ కల్పించడంలో ఆ చట్టాలు విఫలం అయ్యాయనీ అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మహిళల పై అరాచకాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రెజ్ భూషణ్, దేరా బాబా లాంటి ఎంపిలు, బాబాలు, స్వాములు మదమృగాలకి కాపలా కాస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాణం లేని రాళ్లకు చీరలు కట్టి పూజించే రాజ్యంలో, ప్రాణం ఉన్న అతివలు కట్టుకున్న చీరలను గుంజి రాక్షస ఆనందం పొందుతున్న నేటి రాజకీయ నాయకుల వికృత ఆటలో బలైపోతున్న భారతమ్మ ఆడబిడ్డల ఎందరో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మనం రోజూ చదివే పుస్తకాలలో, రాజ్యాంగంలో రాసిపెట్టిన స్త్రీ సామాజిక, సమానత్వం, స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లభించేది ఎప్పుడో వస్తుందో అని ఎదురు చూస్తున్నామని అన్నారు. మత పైత్యం పెరిగిన తర్వాత మానవత్వం, మనిషితనం మిగలవని చాటి చెప్పే విధంగా మణిపూర్ ఘటనే నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏపీ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షులు బాయి రమణమ్మ, పట్టణ నాయకులు పొందూరు నర్సయమ్మ, సూరిడమ్మ, లక్ష్మి, సత్తియ్యమ్మ తదితులు పాల్గొన్నారు.

సేవా నిరతి అభినందనీయం : కోలగట్ల

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : అన్ని వర్గాలకూ అండగా నిలుస్తూ వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్న రోటరీ క్లబ్.. భవిష్యత్తులో మరింత మందికి చేయూత నందించాలని ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక ప్రదీప్ నగర్ వద్ద ఎస్.డి.కే క్యాటరింగ్స్ ఆధ్వర్యంలో విజయనగరం రోటరీ క్లబ్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ఉపసభాపతి మాట్లాడుతూ.. నిర్వాహకులను అభినందించారు. చాలా ఏళ్లుగా తనకు ఈ సంస్థతో అనుబంధం ఉందని, వీరి సేవా కార్యక్రమాలను దగ్గరుండి గమనిస్తున్నారని చెప్పారు. సంస్థ ఆధ్వర్యంలో ఏ కార్యక్రమాలు చేపట్టినా విజయవంతం అవుతాయని తెలిపారు. రక్తదాన ఆవశ్యకతను గుర్తించి శిబిరాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. కేవలం సేవాభావంతోనే తాను రాజకీయాల్లోకి వచ్చానన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇటువంటి ప్రజోపయోగకర కార్యక్రమాలకు తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని వెల్లడించారు. అనంతరం రక్తదాతలకు సర్టిఫికెట్లు అందజేశారు.

ప్రతిభా పురస్కారాలు ప్రదానం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : విద్యార్థులు పోటీతత్వంతో చదవాలని అప్పుడే వారు ఉన్నతశ్రేణిలో ఉతీర్ణులు అవుతారని మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ పచ్చిగుళ్ళ సత్యవతి అన్నారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు శ్రీ వాసవీ ఆర్యవైశ్య వెల్ఫేయిర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు ప్రదాన సభకు గౌరవ అతిథిగా ఆమె హాజరయ్యారు. స్థానిక వెల్ఫేరే అసోసియేషన్ భవనంలో వాసవీమాత ప్రార్ధన గీతంతో ప్రారంభించిన సభలో విశిష్ట అతిధిగా పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కుమ్మరిగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు టెక్నాలజీని ఉపయోగించుకుని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని, అంతేకాని టెక్నాలజీని దుర్వినియోగం చేయడం మంచిది కాదని హితవుపలికారు. విద్యార్థులు మంచిమార్కులు సాధించాలని అన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పి.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులకు మార్కులు కొలమానం కాదని, సబ్జెక్టులపై పట్టు సాధించాలని, విద్యార్థులు తల్లిదండ్రులు పట్ల గౌరవంతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి, ఇంటర్,డిగ్రీ లలో 85 శాతం తో పాసయిన వంద మంది విద్యార్థులకు వెండి పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొడ్డు మురళీకృష్ణ, బలభద్రుని నానాజీ, సంఘం అధ్యక్షులు వెత్సా సత్యన్నారాయణ మూర్తి, కార్యదర్శి మాచర్ల చంద్రశేఖర్ గుప్త, కోశాధికారి విజ్జపు వెంకట శ్రీనివాస్ రావు, కందుల సంతోష్, పేర్ల సీతారామయ్య శెట్టి, మామిడిపాక జగన్మోహనరావు,వంకాయల దాలయ్యశెట్టి పాల్గొన్నారు.

హోంశాఖ మంత్రికి పుష్ప గుచ్ఛెము అందజేసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లాలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించదానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర హెూంశాఖ మంత్రి తానేటి వనితకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పుష్ప గుచ్ఛెము అందజేసి స్వాగతం పలికారు. ఆయనతో పాటు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు.

ప్రతిభ కలిగిన విద్యార్థులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - జామి : మండల కేంద్రమైన జామిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతిభ కలిగిన విద్యార్థులకు ప్రభుత్వం జూనియర్ కళాశాల సాధనసమితి ద్వారా ఆర్థిక సహాయం అందించారు. 2016లో కళాశాల సాధన కోసం ఈకమిటీ ఏర్పడింది. ఈసమయంలో దాతల నుంచి రూ.5లక్షల 27వేలను సేకరించారు. 2022 వరకు కళాశాల రాకపోవడంతో ఈనగదును అందరి ఆమోదం మేరకు సేకరించిన వారినుంచి తిరిగి చెల్లించారు. అనంతరం వడ్డగా వచ్చిన లక్ష రూపాయలను వివిద సేవా కార్యక్రమాలను చేపట్టాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఇప్పటికే స్థానిక గ్రాంథాలయం మరమ్మత్తులకు రూ.30వేలను ఇవ్వడం జరిగింది. అలాగే జామి ఉన్నత పాఠశాలలో వ్యాయామ పరికరాల ఏర్పాటుకు14 వేలను ఇవ్వడం జరిగింది. అనంతరం మంగళవారం ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకుని గతేడాది పదోతరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన నలుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3వేలు చొప్పున ఇవ్వగా, అలాగే తల్లిదండ్రులు లేని 13 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.2వేలు చొప్పున మొత్తం రూ.32 వేలను అందజేసారు. అంతేకాకుండా ఉన్నత పాఠశాలకు రూ.5వేలతో 10 కుర్చీలను అందజేసారు. ఈకార్యక్రమంలో కమిటీ సభ్యులు చలుమూరి సత్యనారాయణ, చుక్క సూర్యనారాయణ, కొత్తలి అప్పలనాయుడు, కొల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఉలిపిరి విద్యార్థినికి గంటేడ చిన్నమ్మలు స్మారక ప్రతిభా పురస్కారం అందజేత

విశాలాంధ్ర - పార్వతీపురం : కొమరాడ మండలంలోని ఉలిపిరి గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినీ చల్లా శిరీషకు రెండువేల రూపాయలు నగదు, గంటేడ చిన్నమ్మలు స్మారక పురస్కారం క్రింద మెమెంటోను మంగళ వారం అందజేసారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల భవనంలో డాక్టరు మంచిపల్లి శ్రీరాములు, ప్రకాష్, గంట జగన్నాథం, సడి.గణపతిరావు, జిల్లెళ్లమూడి అమ్మా సేవాసమితి అధ్యక్షుడు, కార్యదర్శిలు గంటేడ సోమేశ్వర రావు, చిన్నంనాయుడు తదితరుల ఆధ్వర్యంలో సమక్షములో పురస్కారంను శిరీష తల్లిదండ్రులకు అందజేసారు.

అనారోగ్యంతో బాడాం విఆర్‌ఏ మృతి

విశాలాంధ్ర - మెరకముడిదాం : మెరకముడిదాం మండలం బాడాం విఆర్‌ఏ లోగిశ సూర్యనారాయణ(80) అనారోగ్యంతో మంగళవారం నాడు తన స్వగ్రామం బాడాంలో మృతి చెందారు. సూర్యనారాయణ గత కొద్ది రోజులు నుండి అనారోగ్యం తో బాధపడుతున్నట్లు కుటుంబీ కులు తెలిపారు. ఈయనకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు వున్నారు. లోగిశ సూర్యనారాయణ మృతి పట్ల విఆర్ఓ లు సంఘం అధ్యక్షులు తిరుపతి రావు సంతాపం తెలుపు దహన ఖర్చులు నిమిత్తం ఐదు వేలు రూపాయిలు కుటుంబ సభ్యులుకు అందజేశారు. అలాగే మండల విఆర్ఎలు సంఘం అధ్యక్షులు శీర రామప్పడు పరామర్శించారు.

అమరవీరులత్యాగము మరువలేనివి

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : భిన్నత్వంలో ఏకత్వం సాధించడమే మన అజెండా అని బిజెపి స్వచ్ భారత్ కో. కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు పేర్కొన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 77వ స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మంగళవారం కోట వద్ద భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డా. చిట్టి రమణారావు పాల్గొని ముందుగా భారత మాతకు నివాళులు అర్పించి , జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కుసుమంచి సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలందరూ ప్రాణాలు పణంగా పెట్టి పోరాడడం వల్లే స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. అలాగే దేశ పౌరులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా వ్యవస్థాపకులు ఆచార్య, బిజెపి నెల్లిమర్ల కన్వీనర్ బుర్లె శ్రీధర్, బిజెపి విజయనగర అసెంబ్లీ మండల అధ్యక్షులు ఇమంది సుధీర్, కంది సీతారం, పసుపునాటి గిరిబాబు, భాజపా యువమోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరిది దుర్గాప్రసాద్, మైనారిటీ మోర్చా నాయకులు అబ్దుల్ ఆదిల్, బిజెపి నార్త్ మండల కార్యదర్శి జమ్ము రాంబాబు, జిల్లా స్వచ్ భారత్ కో. కన్వీనర్ గుంటుబోయిన కుర్మారావు, భాజపా సీనియర్ నాయకులు రామకృష్ణ రాజు, మజ్జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : బిజెపి జిల్లా కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి పావని జెండా ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి పావని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కింద ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరవేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా స్వతంత్ర పోరాట యోధుల విగ్రహాలను శుభ్రపరిచే కార్యక్రమం బిజెపి చేపట్టిందన్నారు. అలానే జిల్లాలో వివిధ చోట్ల తిరంగా యాత్రలు చేపట్టామన్నారు. అలానే ఆగస్టు 14 “దేశ విభజన భయానక స్మారక దినం” అనే అంశంపై పలుచోట్ల సెమినార్లు మరియు ర్యాలీలు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తీగల హరనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దంతినాడ అప్పలాచారి, ఉపాధ్యక్షులు కట్టా బాబు, కార్యదర్శులు తాడి నానాజీ, బగ్గం వినీత, కంది నాగేశ్వరరావు, గండికోట శాంతి, బిలాల్ అహ్మద్, నీలాపు దేవి, గ్రంధి కృష్ణమూర్తి, మండపాక గిరీష్, సోము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం : మండలంలోని 22 గ్రామపంచాయతీలలో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ కమటీ చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ భారతి, ప్రధానోపాధ్యాయులు కామేశ్వరరావు చేతుల మీదుగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ రమణ సిబ్బంది త్రివర్ణ పతాకం ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షులు లక్ష్మణరావు జడ్పిటిసి సరస్వతి ఆధ్వర్యంలో జెండాను. ఆవిష్కరించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజారావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. తారాపురం ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ రవణమ్మ స్కూల్ కమిటీ చైర్మన్ గణపతి ఎంపిటిసి సభ్యులు సునీత చేతుల మీదుగా జెండాను ఆవిష్కరించారు.

జామి : మండలంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయంలో జెడ్‌పిటిసి గొర్లెసరయు జెండాను ఎగురవేయగా, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎస్.అరుణ జెండాను ఆవిష్కరించారు. జామి పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ బి. వీరబాబు జెండావందనం చేసారు. జామిలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఇతర కార్యాలయాలలో ఆయా శాఖల అధికారులు జెండాలను ఆవిష్కరించగా, గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లు జెండా వందనం చేసారు. ఈసందర్భంగా స్వాతంత్ర్యంయ సాదించిన నాటి సమర యోదులను గుర్తు చేసుకుని వారి ఆశయాల అమలుకు పాటుపడాలని పలువురు సూచించారు. మంల పరిషత్ కార్యాలయంలో ఈఏడాది ఉత్తమ ప్రతిభ కనబర్చిన అట్టాడ సర్పంచ్ పోతల అమ్మన్నదొరకు, ఉపాధి క్షేత్ర సహాయకుడు కూనిరెడ్డి రామకృష్ణకు, మండల పరిషత్ సిబ్బంది శిరికి నగరాజ్ విజయ్‌కుమార్, జోస్నతోపాటు పలువురు ఇతర శాఖల అధికారులకు ప్రతిభా పురస్కారాన్ని, అందజేసారు. ఈకార్యక్రమాలలో తహశీల్దార్ జి. హేమంత్‌కుమార్, ఎంపిడివో ఎం.సతీష్, మండల వైసీపీ అధ్యక్షుడు గొర్లె రవికుమార్, డిసిసిబి డైరక్టర్ పి. సంజీవితోపాటు ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, స్థానిక వైసీపీ నేతలు, విద్యార్థులు, సచివాలయాల ఉద్యోగులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి : ఎందరోఅమరవీరుల త్యాగాల ఫలితంగా నాడు భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని వారికి త్యాగాలను మనం ఎల్లప్పుడూ గుర్తుంచు కోవాలని మండల పరిషత్తు అధ్యక్షులు ఉరిటి రామారావు, ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్లబాపూజీ నాయుడులు అన్నారు. ఆగస్టు 15 సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ రామారావు పతాకావిష్కరణ చేశారు. అదేవిధంగా రావివలస గ్రామ సచివాలయం, జిల్లా పరిషత్ లో ఉన్నత పాఠశాల,మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీ నాయుడు, స్థానిక సర్పంచ్ బొత్స అప్పడు, ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) తదితరులు పతాకావిష్కరణ చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎంపీపీ రామారావు, జడ్పీవైస్ చైర్మన్ బాపూజీ నాయుడులు మాట్లాడారు.ఈరోజు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యము ఎందరో మహానుభావుల త్యాగఫలమని పేర్కొన్నారు. వారి త్యాగ ఫలాలను ఎల్లవేళలా గుర్తుంచు కోవాలని తెలిపారు. ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి జెండాను ఎగురవేశారు. నాగూరుజిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సర్పంచ్ కేతిరెడ్డి శిరీష పతాకావిష్కరణ చేశారు. ఎంపిటిసి సభ్యులు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు)కేతిరెడ్డి అచ్యుతరావులు ప్రసంగించారు. అదే విధంగా గరుగుబిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపీపీ రామారావు స్థానిక సర్పంచ్ కలిశెట్టి ఇందుమతిలు ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జీ పైడితల్లి, ఎంఈఓనగిరెడ్డి నాగభూషణరావు, హెచ్ఎం, ఎస్ఎల్ పాత్రుడు, శాఖగ్రంధాలయం నిర్వహకులు నల్ల మధుసూదనరావు, రౌతు రామినాయుడు పాల్గొన్నారు.

జామి : మండల కేంద్రమైన జామిలో జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విదంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేయడమే కాకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడం పట్ల స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా జనసేన నేతలు జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరంలో అశువులు బాసిన యోదులు గురించి మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాలను, ప్రజలను కాపాడేందుకు జనసైనికులుంతా నడుం బిగించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బోజరాజు సత్యనారాయణ, పివిఆర్ వర్మరాజు, దేగల ఈశ్వరరావు, పిన్నింటి ఆదినారాయణ పోతల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం : గజపతినగరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి మంగళవారం జాతీయ పతాకాన్ని పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

విజయనగరం టౌన్ : 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు స్థానిక దాసన్నపేట విద్యుత్ భవనంలో మంగళవారం ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను ఎపి ఈ పి డీ సి ఎల్ సూపరెండెంట్ ఇంజనీర్ ఎం.లక్ష్మణరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం అన్నారు. ఏదైతే స్వాతంత్ర్య స్ఫూర్తి ఉందో అదే స్ఫూర్తితో శాఖ పరంగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. అనంతరం స్వాతంత్ర్య వేడుకలకు రూపొందించిన శకటం ఆకట్టుకుంది. శకటం ద్వారా ఇంధన పొదుపు,శాఖ పరంగా అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు ప్రజలకు తెలిసే విధంగా ప్రచురించారు. కార్యక్రమంలో ఈ ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి విద్యుత్ శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.